సంక్షేమ ప్రదాత వైఎస్సార్

- వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు
- వాడవాడలా రాజన్న జయంతి వేడుకలు
- సేవా కార్యక్రమాలతో మహానేతకు మనసారా నివాళి


ధర్మానగర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కె.కె.రాజు, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు

కంచరపాలెం: దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో వాడవాడలా సేవా కార్యక్రమాలు చేపట్టి నివాళులర్పించారు. జీవీఎంసీ 55వ వార్డు కంచరపాలెం ధర్మానగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించిన మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గత ఐదేళ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజన్న ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లారన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, వైఎస్సార్‌సీపీ క్యాడర్ నిత్యం ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.వి.ఎస్.శశికళ, కె.కామేశ్వరి, సారిపిల్లి గోవింద్, బర్కత్ అలీ, పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, కో ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు కాయిత పైడి రత్నాకర్, పైడి రమణ, వెంకటరెడ్డి, డి.శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, సీనియర్ నాయకులు, కన్వీనర్లు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మరపురాని మహానేత

46వ వార్డు కైలాసపురంలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో మరపురాని మహానేతగా రాజన్న నిలిచిపోతారని ఆయన అన్నారు. కార్యక్రమంలో సేనాపతి అప్పారావు, చిన్న, ఈశ్వరరావు, నర్సింగరావు, లావణ్య, సీతయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- 47వ వార్డు కంచరపాలెం అరుంధతి నగర్‌లో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో పేదలకు ఆహారం పొట్లాలు, రొట్టెలు పంపిణీ చేశారు. కోరిబిల్లి విజయ్, కె.గురువోజీ, వీర రాఘవులు, రమణ, గంగాధర్, నర్సింగ్, చందు, అనిల్, నాగరాజు, శ్రీను, బాబూరావు, ఎస్.జయకుమార్, గోవింద్, అప్పన్నదొర తదితరులు పాల్గొన్నారు.

మహానేత ఆశయ సాధనకు కృషి

సీతంపేట: జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, 44వ వార్డు కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీనివాసనగర్‌లోని వార్డు కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహానేత చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సుపరిపాలన అందించిన మహోన్నత వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. మహానేత ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాజన్న పాలనలో అందరికీ న్యాయం

సీతమ్మధార: జీవీఎంసీ 24వ వార్డు నక్కవానిపాలెం ఇందిరాగాంధీ పార్కులోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాజన్న హయాంలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు న్యాయం చేశారని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగించారన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గుడ్ల కాత్రాజురెడ్డి, గుడ్ల అశోక్ రెడ్డి, నక్క ప్రకాష్‌రెడ్డి, నక్క అప్పలరెడ్డి, చిన్నా, రఘురామిరెడ్డి, చంద్రమౌళి, గుడ్ల భాస్కరరెడ్డి, గుజ్జు లోకేష్‌రెడ్డి, నక్క రాజశేఖర్‌రెడ్డి, గ్రామ సెక్రటరీ శ్యామలరావు, ఆనందరెడ్డి, దల్లి గురుమూర్తి, గిరి, జాన్ తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక రేసపువానిపాలెంలో గ్రామ అధ్యక్షుడు బేరి గురుమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రేసపు కృష్ణారెడ్డి, లావణ్య, అశోక్‌రెడ్డి, కామేశ్వర రెడ్డి, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వేడుకలు

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 42వ వార్డులో కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగన్నాథపురంలోని ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆళ్ల శ్రీనివాస్ కేక్ కట్‌చేశారు. వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు అందజేశారు. పార్టీ నాయకులు కంచు రమణమూర్తి, సబ్బి నూకరాజు, కొయిలాడ వేణు, శ్రీనివాసరెడ్డి, షేక్ ఖాజా, అలీ, సురేంద్ర లాల్, పీలా గణేష్, వెలుగుల శ్రీనివాస్, చందన్‌సాయి, స్వర్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


అరుంధతి నగర్‌లో వైఎస్సార్‌కు నివాళి అర్పిస్తున్న కార్పొరేటర్ కామేశ్వరి

49, 50, 51, 53 వార్డుల్లో..

మర్రిపాలెం: జీవీఎంసీ 49వ వార్డు ఏఎస్సార్ నగర్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి కార్పొరేటర్ అల్లు శంకరరావు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో ఎస్.రవికుమార్, ఐ.రవికుమార్, ఢిల్లీరావు, సబ్బవరపు శ్రీను, రామారెడ్డి, నాగరాజు, బాబు, రామకృష్ణ, ప్రశాంత్, మహేష్, కిషోర్, శంకర్, సరస్వతి పాల్గొన్నారు.

- 50వ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ సూచనల మేరకు వైఎస్సార్ చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ నాయకులు నివాళులర్పించారు. సీనియర్ నాయకులు సనపల వరదరాజు, పొన్నాడ అప్పారావు, రామారావు, సనపల నారాయణస్వామి, రామ్మోహన్, ఎం.వి.రెడ్డి, రాంబాబు, పైడి ప్రతాప్, వేణు, అశోక్‌కుమార్, రఘు, సరస్వతి, రాధ, త్రినాథ్, సీపాన రాము, కంచరాన రాజేశ్వరరావు,లోవరాజు, రామినాయుడు, చిరంజీవి, వెంకటరమణ పాల్గొన్నారు.


కైలాసపురంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్


44వ వార్డులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు

- 51వ వార్డు కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వుడా కాలనీలోని లవ్ అండ్ కేర్ ఆశ్రమంలోని దివ్యాంగులకు అల్పాహారం ఏర్పాటు చేసి వడ్డించారు. పైడి శ్రీను, దిడ్డి రమేష్, సీనియర్ నాయకులు పొన్నాడ అప్పారవు, పైడి ప్రతాప్, పప్పల లక్ష్మణ్, నేకరాజు, ధర్మవతి, రాణి, గణేష్, జగన్, లక్ష్మీనారాయణ, రంజిత్, పైడిరాజు, రామారావు, ఎర్నిబాబు, సింహాచలం, సూరిబాబు, బాబూరావు పాల్గొన్నారు.
- 53వ వార్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి కార్పొరేటర్ బర్కత్ అలీ, వార్డు ఇన్‌చార్జి గుజ్జు వెంకటరెడ్డి, వార్డు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామలక్ష్మి, రామారావు, భాను, నబి, వలీ, సంపత్ పాల్గొన్నారు.


ఇందిరా పార్కులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, పార్టీ శ్రేణులు


లవ్ అండ్ కేర్ ఆశ్రమంలో దివ్యాంగులకు అల్పాహారం వడ్డిస్తున్న రెయ్యి వెంకటరమణ


ప్రియదర్శిని ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు అందిస్తున్న ఆళ్ల శ్రీనివాసరావు


49వ వార్డులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ అల్లు శంకరరావు


53వ వార్డులో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బర్కత్ అలీ, గుజ్జు వెంకటరెడ్డి


రేసపువానిపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గురుమూర్తిరెడ్డి తదితరులు

క్లుప్తంగా

ఉత్సాహంగా నడక పోటీలు


నడక పోటీల్లో పాల్గొన్న మహిళలు

మురళీనగర్: మురళీనగర్ వనితా వాకర్స్ క్లబ్ వార్షికోత్సవాల నిర్వహణలో భాగంగా అధ్యక్షురాలు పి.ప్రభావతి ఆధ్వర్యంలో సోమవారం వైశాఖి స్పోర్ట్స్ పార్కులో వనితలకు నిర్వహించిన నడక పోటీలు ఉత్సాహంగా సాగాయి. మహిళలకు వయసుల వారీగా గ్రూపులను ఏర్పాటు చేసి పోటీలు జరిపారు. అనంతరం వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలను 101 పూర్వ గవర్నర్ యు.శుభ ప్రారంభించారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధి వైజయంతి మాల, వనితా వాకర్స్ క్లబ్ కార్యదర్శి ఎం.జయ, కోశాధికారి జి.షీలారాణి, జాలీ వాకర్ ఎం.ప్రమీలారావు, వైభవ్ క్లబ్ అధ్యక్షురాలు దుర్గ ప్రసన్న, సంయుక్త కార్యదర్శి ఎస్.రత్నకుమారి, కార్యవర్గ సభ్యులు ఎ.లీలావతి, కౌర్, పి.సుభద్ర, ఎం.స్వాతి మాధురి తదితరులు పోటీల నిర్వహణకు సహకరించారు.

విజేతలకు బహుమతులు


చిన్నారికి బహుమతి అందజేస్తున్న సనపల నారాయణస్వామి తదితరులు

మర్రిపాలెం: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా శ్రీ సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం సీతమ్మధారలోని బాలికల పాపా హోమ్‌లో వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన చిన్నారులకు సమాఖ్య వ్యవస్థాపకుడు సనపల నారాయణ స్వామి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎందరో పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించి, వారి ఉన్నతికి పాటుపడిన మహోన్నత నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో పొన్నాడ అప్పారావు మాస్టారు, రామ్మోహన్, పాపా హోమ్ ఆర్గనైజర్ కాంచన, సనపల రమేష్, వెంకటరావు, రాధ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

హైవేపై చెట్ల కొమ్మల తొలగింపు


హైవేపై శాంతిపురం కూడలి వద్ద చెట్ల కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

సీతంపేట: జాతీయ రహదారిపై చెట్ల కొమ్మలు గుబురుగా పెరగడంతో ట్రాఫిక్ సిగ్నల్స్, వీధి లైట్ల నుంచి వచ్చే వెలుతురుకు అడ్డుతగులుతున్నాయి. దీంతో ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగా కనపడక, రోడ్డుపై తగినంత లైటింగ్ లేక వాహన చోదకులు చాలా కాలంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను జీవీఎంసీ అధికారుల దృష్టికి ఫోర్త్‌టౌన్ ట్రాఫిక్ సీఐ ఎస్.అమ్మినాయుడు, ఎస్‌ఐ వాణీశ్రీ తీసుకెళ్లారు. ఈ మేరకు సోమవారం ఉదయం జీవీఎంసీ సిబ్బంది శాంతిపురం కూడలి వద్ద చెట్ల కొమ్మలు తొలగించారు. హైవేపై వీధి దీపాల లైటింగ్‌కు ఇబ్బంది ఉన్న చెట్ల కొమ్మలు తొలగించాలని జీవీఎంసీ అధికారులను కోరారు.

వ్యాస రచన పోటీలకు విశేష స్పందన

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం జనాభా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ నెల 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'జనాభా పోకడలు–సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు దిశగా పురోగతి' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలకు విశేష స్పందన లభించింది. నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు ఈ నెల 11న బహుమతులు ప్రదానం చేయనున్నారు.

అనంత్ అంబానీకి సృజనాత్మక జ్ఞాపిక


అనంత్ అంబానీ, రాధికల చిత్రాన్ని గీస్తున్న కళాకారుడు ఆర్తు సంఘవి


ఆర్తు సంఘవిని అభినందిస్తున్న కంచర్ల అచ్యుతరావు

సీతమ్మధార: ప్రముఖ వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్‌లకు పెళ్లికానుకగా ఓ సృజనాత్మక జ్ఞాపికను జాతీయ పెన్సిల్ ఆర్ట్స్ కళాకారుడు ఆర్తు సంఘవి అందించనున్నాడు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అనకాపల్లికి చెందిన ఆర్తు సంఘవి న్యూఢిల్లీలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో చేరనున్నాడు. గతంలో దేశ, విదేశీ ప్రముఖుల పెన్సిల్ స్కెచ్‌లను రూపొందించి వారికి అందించిన యువ చిత్ర కళాకారుడు ఆర్తు సంఘవి అనంత అంబానీ, రాధికల చిత్రాన్ని పెన్సిల్‌తో చక్కగా తీర్చిదిద్దాడు. ఈ నెల 12లోపు నూతన వధూవరులకు ఈ జ్ఞాపిక చేరేలా ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు ఏర్పాట్లు చేస్తున్నారు. విమాన మార్గంలో ఈ పెయింటింగ్‌ను అనంత్ అంబానీకి పంపనున్నారు. కంచర్ల అచ్యుతరావు సూచనల మేరకు అనకాపల్లి నూకాలమ్మ, సింహాచలం అప్పన్న, శ్రీకాకుళం సూర్యనారాయణ చిత్రాలను దీవెనలుగా జోడించి నలుపు, తెలుపు పెన్సిల్ ఆర్ట్ చుట్టూ ఆకర్షణీయంగా శుభాకాంక్షలు తెలుపుతూ జ్ఞాపికను రూపొందించాడు. సీతమ్మధార కమ్యూనిటీ హాల్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆర్తు సంఘవిని కంచర్ల అచ్యుతరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆర్తు మాట్లాడుతూ అనంత్ అంబానీ వివాహం సందర్భంగా ఉత్తరాంధ్ర కళాకారుల తరఫున ఈ జ్ఞాపికను పంపిస్తున్నట్లు తెలిపాడు.

'పరిష్కార వ్యవస్థ'కు 20 అర్జీలు


అర్జీలు పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీరాంమూర్తి


అర్జీదారుల సమస్యలు వింటున్న జెడ్సీ కృష్ణ

సీతమ్మధార: సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి 20 అర్జీలు అందాయి. తహసీల్దార్, మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జి.శ్రీరాంమూర్తి అర్జీదారుల నుంచి వాటిని స్వీకరించారు. కుల, ఆదాయ, నివాస, కుటుంబ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాల కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్ ఎ.త్రినాథ్, ఆర్‌ఐ ఇబ్రహీం, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

జోన్–5కు నాలుగు వినతులు

కంచరపాలెం: జ్ఞానాపురంలోని జీవీఎంసీ జోన్–5 కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం సోమవారం జరిగింది. అర్జీదారుల నుంచి జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ వినతులు స్వీకరించారు. వాటిని ఆయా విభాగాల అధికారులకు అందజేసి, సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జెడ్సీ ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి 2, పబ్లిక్ హెల్త్‌కు 1, ఇంజినీరింగ్ విభాగానికి 1 చొప్పున వినతులు అందినట్లు జెడ్సీ తెలిపారు.

పార్కింగ్‌లో ఉన్న వాహనాలపై చలానాలు

- పోలీసులను నిలదీసిన స్థానికులు


ట్రాఫిక్ పోలీసులను నిలదీస్తున్న వాహనదారులు

సీతమ్మధార: నక్కవానిపాలెం 60 ఫీట్ రోడ్డులో పార్కింగ్‌లో ఉన్న తమ వాహనాల ఫొటోలు తీసి చలానాలు వేయడంపై స్థానిక వాహనదారులు ట్రాఫిక్ పోలీసులను నిలదీశారు. సోమవారం ఆ ప్రాంతంలోకి స్థానికులు, వాహనదారులు రావడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. తాము పార్క్‌చేసిన వాహనాలపై చలానాలు వేయడం సరికాదని ట్రాఫిక్ సీఐ ప్రసాద్ వద్ద గగ్గోలు పెట్టారు. సీఐ రంగంలోకి దిగి సర్దిచెప్పడంతో స్థానికులు శాంతించారు.

గైస్ విద్యార్థినులకు ఏఐసీటీఈ ఉపకార వేతనాలు


ప్రతిభా ఉపకార వేతనాలు పొందిన గైస్ విద్యార్థినులు

మురళీనగర్: సాంకేతిక విద్యలో బాలికలను ప్రోత్సహించడానికి ఏఐసీటీఈ ప్రవేశపెట్టిన ప్రగతి ఉపకార వేతనాలకు కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్ (గైస్) బాలికలు ఎంపికయ్యారు. ఈ మేరకు ఏడుగురు విద్యార్థినులకు ఏడాదికి రూ.50 వేల చొప్పున మూడేళ్లకు కలిపి ఒక్కొక్కరికీ రూ.1.5 లక్షలు మంజూరైనట్లు గైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. కెమికల్ డిప్లమా విభాగానికి చెందిన ఎం.స్నేహారిక, కె.చాందిని, వై.లక్ష్మి, బి.రోహిత, కె.దేష్ణ, పెట్రో కెమికల్స్ నుంచి బి.రాజ్యశ్రీ, ఆయిల్ అండ్ టెక్నాలజీ నుంచి పి.స్వర్ణలత ఈ ఉపకార వేతనాలు పొందినట్లు చెప్పారు.

విద్యార్థినులకు అభినందన

పదో తరగతిలో అత్యధిక మార్కులకు డిప్లొమా మొదటి సంవత్సరానికి, డిప్లొమా మొదటి సంవత్సరంలో పొందిన మార్కులకు డిప్లొమా ద్వితీయ సంవత్సరం, డిప్లొమా ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించినందుకు డిప్లొమా మూడో సంవత్సరానికి వీరు ఉపకార వేతనాలు పొందారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థినులను గైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, కెమికల్ హెడ్ డాక్టర్ బీవీ లక్ష్మణరావు, పెట్రో కెమికల్స్, ఆయిల్ టెక్నాలజీ, ప్లాస్టిక్ అండ్ పాలిమర్స్ హెడ్‌లు సిహెచ్.జయప్రకాష్‌రెడ్డి, దామోదర్, ప్రశాంతకుమారి అభినందించారు.

వైశాఖి పార్కులో వాకింగ్ ట్రాక్ ప్రారంభం


వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభిస్తున్న వెంకటేశ్వరరావు, పృథ్వీరాజు, వరప్రసాద్

మురళీనగర్: మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కులో నూతనంగా అభివృద్ధి చేసిన నడక మార్గాన్ని సోమవారం తెరిచారు. ఇక్కడ మట్టితో నిర్మించిన వాకింగ్ ట్రాక్ మరమ్మతులకు రావడంతో ఆధునాతన నడక మార్గాన్ని నిర్మించాలని పార్క్ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు సుమారు నెల రోజుల పాటు నిర్మాణ పనులు జరిగాయి. పార్కు అధ్యక్షుడు సనపల వరప్రసాద్ పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించిన పనులు పూర్తికావడంతో మార్గాన్ని వాకర్స్, సందర్శకులకు అందుబాటులోకి తెచ్చారు. ఈమేరకు సోమవారం వరప్రసాద్ ఆధ్వర్యంలో పార్కు సలహా మండలి సభ్యులు సంకు వెంకటేశ్వరరావు, జనపురెడ్డి పృథ్వీరాజుల చేతుల మీదుగా వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించారు. నడక మార్గం నిర్మాణానికి విశేష కృషి చేసిన పార్కు కమిటీ ఉప కార్యదర్శి రఘురామ పండాను ఘనంగా సత్కరించారు. సహకరించిన కార్యవర్గ సభ్యులు కోరాడ మురళీధర్, చింతాడ రామారావు, లంకా వెంకట సుధాకర్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పల్లా చంద్రమౌళి, కోశాధికారి మళ్ల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి పి.కనకరాజు, కార్యవర్గ సభ్యులు టి.సత్యనారాయణ రాజు, పి.శ్రీనివాసరావు, రోణంకి నాగేశ్వరరావు, యడ్ల దేముడు, పి.సన్యాసిరావు, వి.రాఘవయ్య, పూర్వ ఉపాధ్యక్షులు పి.గోవిందరెడ్డి పాల్గొన్నారు.

'విజయ నిఘంటు చంద్రిక' ఆవిష్కరణ రేపు


మాట్లాడుతున్న విజయకుమార్

సీతంపేట: శ్రీగోకుల్‌చంద్ర, రాహుల్ చంద్ర మెమోరియల్ ట్రస్టు, సహృదయ సాహితి సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో 'విజయ నిఘంటు చంద్రిక' ఆవిష్కరణ జరుగుతుందని విజయ్ నిర్మాణ్ కంపెనీ అధినేత ఎస్.విజయకుమార్ తెలిపారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతిలోని వేదిక్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ రాణి సదాశివమూర్తి పర్యవేక్షణలో విజయ తెలుగు వైద్యుతి మహానిఘంటువు రూపొందిందని, ఇది ఇ డిక్షనరీ అని పలువురు నిపుణుల సహకారంతో సదాశివమూర్తి ఈ మహా నిఘంటువును పూర్తిచేశారని తెలిపారు. పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నిఘంటువును ఆవిష్కరించి సందేశం ఇస్తారని తెలిపారు. సాహితీవేత్త డీవీ సూర్యారావు నిఘంటు స్వరూపాన్ని పరిచయం చేస్తూ ఇప్పటికే ఉన్న ప్రసిద్ధ నిఘంటువులలోని పదాలతో పాటు విజ్ఞాన శాస్త్రాలలోని పరిభాషిక పదాలు ఇందులో చేర్చారని, 50వేలకు పైగా పదాలు ఇందులో ఉంటాయని తెలిపారు. ఆరోజు జరగనున్న సభలో ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, బేతవోలు రామబ్రహ్మం, కోలవెన్ను మలయవాసిని, డీవీ సూర్యారావు ప్రసంగిస్తారని తెలిపారు. సహృదయ సాహితి అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్, కేజీ వేణు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు మెగా ఫాగింగ్


సీతంపేటలో మెగా ఫాగింగ్ చేస్తున్న జీవీఎంసీ సిబ్బంది

సీతంపేట: జీవీఎంసీ 25వ వార్డులో సోమవారం సాయంత్రం దోమల నిర్మూలనకు మెగా ఫాగింగ్ నిర్వహించారు. సీతంపేట, బీటీఆర్ కాలనీ, హరిజన వీధి, కనకమ్మ వీధి, గణేష్‌నగర్ 1, 2, 3, గొల్లవీధి 1, 2, 3, పాత చేపల బజారు, రాజేంద్రనగర్, శాంతిపురం, మధురానగర్, గురుద్వారా హైవే ప్రాంతాల్లో జీవీఎంసీ సిబ్బంది ఫాగింగ్ చేశారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, వారానికి ఒక రోజు డ్రైడే పాటించాలని, తద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చని జీవీఎంసీ మలేరియా సూపర్‌వైజర్ కె.శివసత్యనారాయణ, ఆపరేటర్ రాంబాబు స్థానికులకు అవగాహన కల్పించారు.